నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 30 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 30, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు : 12 PAGES


గర్భిణులు అందుకున్న కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు (ఫైల్)



# హిట్టు.. న్యూట్రిషన్ కిట్టు

- తల్లీబిడ్డ ఆరోగ్యానికి భరోసా కల్పించేలా సర్కారు న్యూట్రిషన్ కిట్లు
- గర్భిణుల ఆరోగ్యంతోపాటు కడుపులోని బిడ్డ ఎదుగుదలకు దోహదం
- అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు రక్తహీనత పరీక్షలు
- లోపం ఉన్న వారికి బలవర్ధకమైన ఆహారం అందజేత
- జిల్లాలో 16,300 మంది గర్భిణులకు కిట్ల పంపిణీ
- సీఎం కేసీఆర్‌ను మరవమంటున్న లబ్ధిదారులు

4వ పేజీలో



'జన్మనిచ్చే తల్లి, పుట్టబోయే బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉండాలి. కడుపులో బిడ్డ ఎదుగుదల కోసం గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి.' ఇవన్నీ అందరికీ సాధ్యం కాదనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వమే గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు అందజేస్తూ భరోసా కల్పిస్తున్నది. ప్రభుత్వ ఆస్పత్రులు, పీహెచ్‌సీల్లో ఉచితంగా వైద్య పరీక్షలు చేయిస్తున్నది. రక్తహీనత ఉన్న వారిని గుర్తించి.. అంగన్‌వాడీ కేంద్రాల్లో బలవర్ధకమైన ఆహారం అందజేస్తున్నది. తల్లి కడుపులో బిడ్డ ఆరోగ్యంగా ఎదగడం.. ప్రసవ సమయంలోనూ సమస్యలు తలెత్తకుండా చేయాలనే ఉద్దేశంతో న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. గర్భిణులు సాధారణ ప్రసవం అయ్యేందుకు కూడా కిట్లలోని ప్రొటీన్లు ఎంతో దోహదపడుతున్నాయి. ఈ పథకం కింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 16,300 మంది గర్భిణులు లబ్ధి పొందారు. తమ ఆరోగ్యం, పిల్లల ఆరోగ్యంపై ఇంతటి శ్రద్ధ పెడుతున్న సీఎం కేసీఆర్‌ను, తెలంగాణ ప్రభుత్వాన్ని ఎన్నటికీ మరువమంటున్నారు లబ్ధిదారులు.

*- భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ)*

## భక్తరామదాసు ఎత్తిపోతల ఆలోచన ముమ్మాటికీ కేసీఆర్‌దే !

నిజమైన అపర భగీరథుడు కేసీఆర్..

- తుమ్మల గొప్పలు కేవలం ప్రగల్భాలు మాత్రమే..
- కాంగ్రెస్ పార్టీకి పవర్ ఇస్తే కరెంటు కట్ తప్ప ఇంకేమీ ఉండదు
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- ఖమ్మం నగరంలో ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

4

## బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టండి.. అభివృద్ధికి బాటలు వేయండి

- రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించింది సీఎం కేసీఆరే..
- రైతులకు భరోసా కల్పించేందుకే రైతుబంధు, రైతుబీమా
- ఆత్మీయ సమావేశంలో ఎంపీ నామా నాగేశ్వరరావు
- సీఎం కేసీఆర్ సహకారంతో 'పేట' అభివృద్ధి : ఎమ్మెల్యే మెచ్చా

8వ పేజీలో



పార్టీ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ నామా

## అభివృద్ధిని చూడండి.. ఆశీర్వదించండి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు
- ఐదింట్లో గెలుపు బీఆర్ఎస్‌దే..
- బూర్గంపహాడ్‌లో 80 కుటుంబాలు పార్టీలో చేరిక

8వ పేజీలో



మోరంపల్లిబంజరలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

## కేసీఆర్‌తోనే గిరిజన గ్రామాల అభివృద్ధి

- మళ్లీ అధికారం బీఆర్ఎస్‌దే..
- ఎమ్మెల్సీ తాతా మధు



పార్టీలో చేరుతున్న మహిళలకు కండువాలు కప్పుతున్న ఎమ్మెల్సీ తాతా మధు, తెల్లం

8

## పోడు రైతులకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే..

- ఇల్లెందు నియోజకవర్గ అభ్యర్థి బానోత్ హరిప్రియ



వివరాలు 08లో..

ప్రజలతో పాదయాత్రగా గ్రామంలోకి వెళ్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

## అండగా ఉంటా.. ఎన్నికల్లో గెలిపించండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా

8

ప్రజలకు అభివాదం చేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వనమా

